క్లుప్తంగా

పంట పొలాల్లో విద్యుత్ మోటార్ల చోరీ

కొల్లూరు: పంట పొలాల్లో విద్యుత్ మోటార్లు చోరీకి గురైన ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. బాధిత రైతుల కథనం మేరకు.. మండలంలోని చినపులివర్రు, రావికంపాడు డొంక రోడ్లలో రోడ్డు వెంబడి ఉన్న విద్యుత్ మోటార్ల సాయంతో శనివారం సాయంత్రం వరకు రైతులు మొక్కజొన్న పంటకు నీళ్లు పెట్టుకుని రాత్రి సమయానికి ఇళ్లకు వెళ్లారు. అర్ధరాత్రి సమయంలో రోడ్డు పక్కగా ఉన్న మోటార్లను తీసుకెళ్లారు. ఆదివారం ఉదయం పంట పొలాలకు వెళ్లిన రైతులు పొలాల్లో ఉండాల్సిన మోటార్లు కనిపించకపోవడంతో దొంగతనానికి గురైనట్లు గుర్తించారు. చినపులివర్రు ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న రెండు మోటార్లు చోరీకి గురైనట్లు మొదట గుర్తించగా, అదే మార్గంలో ఉన్న రావికంపాడు ప్రాంతంలో రోడ్డు వెంబడి ఉన్న మోటార్లు దొంగతనానికి గురైనట్లు గమనించిన సంబంధిత రైతులు కొల్లూరు పోలీసులను ఆశ్రయించారు. రెండు ప్రాంతాలలో సుమారు రూ.1.50 లక్షల విలువైన విద్యుత్ మోటార్లు చోరీకి గురైనట్లు కొల్లూరు పోలీసు స్టేషన్‌లో రైతులు ఫిర్యాదు చేశారు.

బీసీలు ఏకతాటిపై ముందుకు సాగాలి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శంకరరావు



రేపల్లె రూరల్: బీసీలు తమ హక్కుల సాధనకై ఏకతాటిపై ముందుకు వెళ్లాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలను రాజకీయ పార్టీల నాయకులు ఓటు బ్యాంకులుగా మాదిరిగా వాడుకుంటున్నారన్నారు. బీసీలకు చట్ట భద్రత కల్పిస్తూ జీలోలు జారీ చేసినప్పటికి ఆచరణలో పూర్తిస్థాయిలో ఆచరణ కావటంలేదన్నారు. తెలుగు రాష్ట్రాలలో 52శాతంగా బీసీలను ఆయా రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగానే వినియోగించుకుంటున్నాయన్నారు. బీసీలు చైతన్యవంతులై ఒకతాటి పైకి వచ్చి తమ హక్కులు సాధించుకోవాలని కోరారు. సమావేశంలో బీసీ సంఘం నాయకులు కేసన నాగమల్లేశ్వరరావు, రాంబాబు, కృష్ణ, రవిబాబు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత



రేపల్లె రూరల్: మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా సత్తా చాటుతున్నారని కౌన్సిలర్ షేక్ అస్మానా అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మదర్ థెరిస్సా మహిళా యునెస్కో క్లబ్ ఆధ్వర్యంలో యునెస్కో క్లబ్ కార్యాలయంలో నిర్వహిస్తున్న పలు ఆటల పోటీలు ముగిశాయి. ఈ సందర్భంగా స్థానిక కార్యాలయంలో ఆదివారం విజేతలకు బహుమతుల అందజేశారు. బాస్కెట్ బాల్‌లో రూప, డి.రమాదేవి, సాఫ్ట్‌బాల్‌లో శ్రావణి, కవిత, మ్యూజికల్ చైర్స్‌లో రూప, వేముల రమాదేవి వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలవగా వీరికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ డైరెక్టర్ దాసరి ఝాన్సీలక్ష్మి, సభ్యులు విజయభారతి, షేక్ అస్మా, పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు నివాళి



బాపట్ల: మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే దంపతులు సమాజాభివృద్ధికి ఎంతో కృషి చేశారని బీటీఏ నాయకుడు బడుగు కిషోర్ పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఆమె విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేసి నివాళులరించారు. కార్యక్రమంలో కిషోర్ మాట్లాడుతూ మహిళా విద్యాభివృద్ధికి ఆమె చేసిన సేవలు గుర్తు చేశారు. కార్యక్రమంలో బీటీఏ నాయకులు సురేష్, చంద్రశేఖర్, భాస్కర్‌గౌడ్, ఉప్పాల వెంటేశ్వర్లు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

గుంటూరు మెడికల్: సమాజంలో అట్టడుగునున్న బడుగు, బలహీన వర్గాలకు చేయూతనిచ్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర మహిళ కమిషన్ మాజీ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, ఎమ్మెల్సీ పోతుల సునీత పేర్కొన్నారు. అంర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా తాడేపల్లిలోని క్యాంపు క్యార్యాలయంలో యువనారీస్ హెల్త్ కేర్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ షమ సుల్తానాను సన్మానించారు. కార్యక్రమంలో హోప్‌విన్ హాస్పిటల్స్ మేనేజర్ నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



వేమూరు నుంచి బస్‌లతో ర్యాలీగా తరలి వెళుతున్న నాయకులు



రేపల్లె నుంచి ర్యాలీని ప్రారంభిస్తున్న పట్టణ కన్వీనర్ రాధాకృష్ణమూర్తి



పి.వి.పాలెం నుంచి సిద్ధం సభకు తరలివెళ్లిన అభిమానులు



పాత ఇస్లాంపేట నుంచి..

సిద్ధం సభ చరిత్రలో నిలిచిపోతోంది..

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త అశోక్‌బాబు
- కార్యకర్తల్లో సిద్ధం జోష్

భట్టిప్రోలు: బాపట్ల జిల్లా మేదరమెట్లలో లక్షలాది మందితో నిర్వహిస్తున్న సిద్ధం సభ చరిత్రలో నిలిచిపోతోందని వైఎస్సార్ సీపీ వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. సభ విజయవంతం చేసేందుకు అశోక్‌బాబు కుటుంబ సభ్యులు, టీమ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు కృషి చేశారు. సభకు బస్సు వెళ్తున్న నాయకులతో మాట్లాడారు. తరలివెళ్తున్న నాయకులకు చీరాల వసతి కల్పించారు. ఆయన సోదరుడు డాక్టర్ వరికూటి అమృతపాణి, కుమారులు గౌతమ్, శ్రీ తేజస్, సతీమణి లక్ష్మి పర్యవేక్షించారు.



భట్టిప్రోలులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన జగనన్న నువ్వే మా భవిష్యత్ ప్లకార్డులు ప్రదర్శన

అన్ని దారులు 'సిద్ధం' వైపే

భట్టిప్రోలు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యే జిల్లా పరిధిలోని మేదరమెట్ల సమీపం పి.గుడిపాడులో నిర్వహించే సిద్ధం సభకు అన్ని వర్గాల ప్రజలు ఆదివారం భారీగా తరలివెళ్లారు. స్సులు, ప్రైవేట్ వాహనాల్లో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. భట్టిప్రోలు సర్పంచి దారా రవికిరణ్మయి, కో–ఆప్షన్ సభ్యులు షేక్ సలీమ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న నువ్వే మా భవిష్యత్ అంటూ ప్లకార్డులు ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి.

కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వివిధ విభాగాల నాయకులు బండారు శ్రీనివాసరావు, దారా చెన్నయ్య, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు. పార్టీ మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు, ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, పెదలంక నుంచి న్యాయవాది చిలుమూరి రామమోహన్‌రావు, మండల జేఏసీ కన్వీనర్ గోవర్ధనగిరి చినబుజ్జి, కార్పొరేషన్ డైరెక్టర్ శేరు శ్రీనివాసరావు వెళ్లిన వారులో ఉన్నారు.

చంద్రబాబు గుణపాఠం తప్పదు..

రేపల్లె రూరల్: సిద్ధం సభకు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు అధిక సంఖ్యలో ఆదివారం తరలివెళ్లారు. రానున్న ఎన్నికల్లో జగనన్నకు తోడులా నిలుస్తామంటూ రెట్టించిన ఉత్సాహంతో సొంత వాహనాలలో అభిమానులు ఉత్సాహంగా తరలివెళ్లారు. చెరుకుపల్లి మండలం నుంచి తరలివెళ్లిన వాహనాల ర్యాలీని సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ ప్రారంభించి మాట్లాడారు. ఇచ్చిన మాటకు కట్టుబడి అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న జగనన్నకు అండగా నిలుస్తామంటూ నియోజకవర్గం నుంచి స్వచ్ఛందంగా సిద్ధం సభకు ప్రజలు తరలి రావటం ఆనందంగా ఉందన్నారు. ఓట్ల కోసం ప్రజలను మభ్యపెట్టి పార్టీలతో పొత్తు పెట్టుకుంటున్న చంద్రబాబుకు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.



సిద్ధం సభకు బయలుదేరిన జంపని గ్రామస్తులు

కర్లపాలెం నుంచి..

కర్లపాలెం: సిద్ధం సభకు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు. కర్లపాలెం మండలంలోని 16 గ్రామ సచివాలయాల పరిధిలో వైఎస్సార్ సీపీ కర్లపాలెం మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు, ఎంపీపీ యారం వనజ, ఏఎంసీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ ఆధ్వర్యంలో బహిరంగ సభకు వెళ్లారు. సభకు తరలివెళ్ళిన వారిలో వైఎస్సార్ సీపీ నాయకులు పందరబోయిన సుబ్బారావు, కాగిత బుల్లియ్య, పరమానందకుమార్, ఆట్ల నాగేశ్వరరెడ్డి, పేరాల వెంకట సురేష్, అమీర్‌బేగ్, అక్కల శ్రీనివాసరెడ్డి, నక్కా లలితకుమారి, కాగిత కరుణకుమారి, మల్లెల ఆదాము, దబ్బుకూటి ఏడుకొండలు, యల్లావుల సురేష్, రాతంశెట్టి లక్ష్మణరావు, నాదెండ్ల భానుప్రసాద్, తాంత్ర సాంబశివరావు, ఆట్ల అయ్యప్పరెడ్డి, కంకిపాటి నాగరాజు, సాగర్, కావూరి శ్రీనివాసరావు, పిట్టు నాగాంజనేయరెడ్డి, ఏట్ర సత్యనారాయణరెడ్డి, గొర్ల సుబ్బారావు, పులుగు మునిరెడ్డి, దేవరకొండ అంకమ్మ, గొర్ల కమల, సమ్మెట వెంకటేశ్వరరెడ్డి, భావన్నారాయణ పాల్గొన్నారు.

బాపట్ల: సిద్ధం సభకు బాపట్ల నియోజకవర్గం నుంచి భారీగా తరలివెళ్ళారు. ఎమ్మెల్యే కోన రఘుపతి ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి ఆర్టీసీ, ప్రైవేటు బస్సులతో పాటు కార్లులో భారీగా తరలివెళ్ళారు. బాపట్ల పట్టణం, మండలం, కర్లపాలెం, పిట్టలవానిపాలెం నుంచి వెళ్లారు. ఉదయం నుంచే బస్సుల్లో బయలుదేరిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో రహదారులన్నీ సిద్ధం సభ వైపే అన్న విధంగా మారిపోయింది. రేపల్లె, వేమూరు నియోజకవర్గాల నుంచి వచ్చే వాహనాలను బాపట్ల పట్టణంలోనికి అనుమతించకుండా జాతీయ రహదారి నుంచే నేరుగా చీరాల వైపునకు పంపారు. ఏ వాహనం చూసిన సిద్ధం... సిద్ధంగా అంటూ వైఎస్సార్‌సీపీ కార్యకర్తల నినాదాలతో హోరెత్తిపోయింది.



కూచిపూడిలో నుంచి తరలి వెళ్లిన వైఎస్సార్‌సీపీ నాయకులు

అభిమానాన్ని చాటుకున్న మహిళలు..

సిద్ధం సభలకు భారీగా జనసందోహంతో నిండిపోతుందని, మహిళలకు కాకుండా పురుషులు మాత్రమే రావాల్సిందిగా నాయకులు చెప్పినప్పటికి మహిళలు భారీగా సంఖ్యలో సభకు తరలి వెళ్లారు.

వలివేరు నుంచి..

వలివేరు(వేమూరు): బాపట్ల జిల్లా అద్దంకి నియోజక వర్గం మేదరమెట్ల వద్ద ఏర్పాటు చేసిన సిద్ధం సభకు చుండూరు మండలంలోని వలివేరు గ్రామంలో ఆదివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

కొల్లూరు నుంచి తరలిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

కొల్లూరు: సిద్ధం సభకు వైఎస్సార్ సీపీ అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. కొల్లూరులో మండల కన్వీనర్ సూర్యదేవర రామకృష్ణ, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, జేసీఎస్ మండల కన్వీనర్ అయిల సుబ్బారావు జెండాలను ఊపి బస్సులను సాగనంపారు. సభకు తరలివెళ్లేందుకు గ్రామ గ్రామాల నుంచి అన్ని వర్గాల నుంచి ప్రజలు భారీగా తరలిరావడంతో పార్టీ వర్గాలలో నూతనోత్సాహం వెల్లివిరిస్తుంది. మండలంలోని 24 పంచాయతీల నుంచి సుమారు 2, 500 మంది వరకు సభకు తరలివెళ్లారు.



భట్టిప్రోలు మండలం ఆళ్లమూడి నుంచి బయలు దేరిన మహిళ కార్యకర్తలు

వేమూరు: సిద్ధం సభకు నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు కదలి వెళ్లారు. 230 బస్సులు, 100 కారుల్లో తరలి వెళ్లారు.

కూచిపూడి(వేమూరు): అమృతలూరు మండలంలోని కూచిపూడి గ్రామంలో సిద్ధం సభకు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో కదిలి వెళ్లారు.

కార్యకర్తలకు భోజన వసతి

వేమూరు: నియోజకవర్గంలోని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సమన్వయ కర్త వరికూటి అశోక్‌బాబు భారీ స్థాయిలో భోజన ఏర్పాట్లు చేశారు. బాపట్ల జిల్లా అద్దంకి నియోజక వర్గంలోని మేదర మెట్ట సమీపంలో ఏర్పాటు చేసిన సిద్ధం సభకు కదలి వచ్చిన నాయకులకు, కార్యకర్తలకు చీరాల నియోజకవర్గం వేటపాలెం గ్రామం వద్ద భారీ స్థాయిలో భోజనం ఏర్పాటు చేశారు. 15 వేల మంది హాజరయ్యారు.



అశోక్‌బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో భోజనం చేస్తున్న కార్యకర్తలు



వలివేరు గ్రామంలో సిద్ధం సభకు తరలి వెళ్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



జగనన్న మాస్క్‌లు ధరించి సిద్ధం సభకు తరలివెళ్తున్న రేపల్లె పట్టణానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



పేటేరు గ్రామస్తులు..



వైఎస్సార్ సీపీ కర్లపాలెం మండల అధ్యక్షుడు ఏడుకొండలు ఆధ్వర్యంలో తరలి వెళ్తున్న నాయకులు



బాపట్ల నుంచి సిద్ధం సభకు తరలివెళ్తున్న అభిమానులు

వైభవంగా ఉత్సవ విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు

భట్టిప్రోలు: స్థానిక కంచి కామాక్షి సమేత బాలకోటేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం స్వామి వార్ల ఉత్సవ విగ్రహ ప్రతిష్టా మహోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరువీధుల పవన్ కుమార్– శ్రీదివ్య దంపతులు శాంతి కల్యాణంలో పాల్గొన్నారు. స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను దాత తిరువీధుల వీరమోహన్‌రావు–పద్మావతి దంపతులు అందించి అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో కుల మతాలకు అతీతంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. యాజ్ఞీక బ్రహ్మ ఇనమనమెళ్లూరి శ్రీరామచంద్ర శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించగా ఆలయ అర్చకులు వెల్లటూరు సువర్ణాచారి పర్యవేక్షించారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచి బూర్లె రామప్రసాద్ పాల్గొన్నారు.



కంచి కామాక్షి సమేత బాలకోటేశ్వరస్వామి వార్ల ఉత్సవ విగ్రహాలకు పూజలు

పెదపులివర్రులో వసంతోత్సవం

భట్టిప్రోలు మండలం పెదపులివర్రులో కొలువైన చరిత్ర ప్రసిద్ధి గాంచిన బాలా త్రిపుర సందరి సమేత రాజరాజ నరేంద్ర స్వామి కల్యాణ మహోత్సవాలలో భాగంగా ఆదివారం నిత్యహోమం, బలిహరణ, వసంతోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉభయ దాతలుగా కొల్లూరు వెంకట రత్నం కుమారులు, దేవాలయ నిర్వాహకులు వ్యవహరించారు. శనివారం రాత్రి స్వామి రథోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఉభయదాతగా నూతక్కి నాగేశ్వరరావు వ్యవహరించారు. కార్యక్రమాన్ని దేవాలయ కార్యనిర్వాహణాధికారి మేకా సాంబశివరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ జంపని అంజయ్య పర్యవేక్షించారు.

అగస్త్యేశ్వరస్వామికి పూర్ణాహుతి..

భట్టిప్రోలు మండలం వెల్లటూరులో కొలువైన అగస్త్య మహర్షి ప్రతిష్ఠించినట్లు ప్రసిద్ధి చెందిన బాలా త్రిపుర సుందరీ సమేత అగస్త్యేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం పూర్ణాహుతి, వసంతోత్సవం, అవభృత స్నానం జరిగింది. రాత్రి ధ్వజావరోహణ, పుష్పయాగోత్సవం నిర్వహించారు. కార్యక్రమాలను కార్యనిర్వాహణాధికారి దీవి వేంకట అప్పలాచార్యులు పర్యవేక్షించారు.



రథోత్సవంపై ఊరేగుతున్న కల్యాణమూర్తులైన బాలా త్రిపుర సుందరి సమేత రాజరాజ నరేంద్రస్వామి

తిరునాళ్లలో ఇరువర్గాల ఘర్షణ

- పలువురికి గాయాలు
- ద్విచక్ర వాహనం దహనం
- కోడి కత్తులతో పరస్పరం దాడులు

కొల్లూరు: తిరునాళ్లలో యువకుల అత్యుత్సాహం శ్రుతిమించి రెండు సామాజిక వర్గాల నడుమ ఘర్షణకు దారి తీసిన ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. కొల్లూరు అనంతభోగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలలో భాగంగా తిరునాళ్ల కార్యక్రమం నిర్వహించారు. తిరునాళ్లలో కొల్లూరు ఎస్సీ కాలనీకి చెందిన యువకులతో పాటు, మండలంలోని గాజుల్లంక, ఆవులవారిపాలెం గ్రామాలకు చెందిన యువకులు ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ హల్‌చల్ చేయడం ప్రారంభించారు. గతంలో ఇరు సామాజికవర్గాల యువకులకు గొడవలను మనస్సులో పెట్టుకున్న యువకులు ఘర్షణలకు దిగారు. ఘర్షణల అనంతరం ఇరు సామాజిక వర్గాలకు చెందిన యువకులు తమతమ అనుచరులతో ఫోన్‌ల ద్వారా సమాచారం అందించుకోవడంతో కొల్లూరు వీధుల్లో బాహాబాహీకి దిగి ఒకరిపై ఒకరు పరస్పరం రాళ్లు, కర్రలతో దాడులకు తెగబడ్డారు. రెండు వర్గాలకు చెందిన యువకులు కోడి కత్తులతో దాడులు చేసుకోవడంతో ఇరువర్గాలకు చెందిన యువకులు గాయపడ్డారు. అనంతరం లంక గ్రామాలకు చెందిన యువకుల ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్న కొల్లూరుకు చెందిన యువకులు భారీ సంఖ్యలో చేరి కర్రలతో ద్విచక్ర వాహనాన్ని ధ్వంసం చేయడంతోపాటు, పెట్రోలు పోసి నిప్పు పెట్టారు. పోలీసులు వివాదాన్ని సర్దుబాటు చేసి గుంపులుగా చేరిన యువకులను చెదరగొట్టడానికి చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో పరిస్థితి శ్రుతిమించింది. స్థానిక గ్రోమోర్ సెంటర్ వద్ద నాలుగు రోడ్ల కూడలిలో పెద్ద సంఖ్యలో కొల్లూరుకు చెందిన యువత గుమ్మికూడటంతో ట్రాఫిక్ భారీగా స్తంభించింది.



కొల్లూరులో కొట్లాటలో ద్విచక్ర వాహనాన్ని దహనం చేస్తున్న దృశ్యం

రైతు వ్యథలు, కన్నీటి దర్పణం 'మట్టి బండి'

గుంటూరు: ప్రకృతి అనుకూలించక, నకిలీ విత్తనాలు, పురుగు మందులు, గిట్టుబాటు ధరలు లేక అన్ని రకాలుగా దోపిడీకి గురవుతున్న రైతు వ్యథల కథల కన్నీటి దర్పణం 'మట్టి బండి' పుస్తకమని ప్రముఖ విద్యా, సాహితీవేత్త డాక్టర్ నాలేశ్వరం శంకరం పేర్కొన్నారు. ఆదివారం బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం శ్రీ పద్మావతి కల్యాణ మండపంపై ప్రముఖ సాహిత్యవేత్త డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ మూడో ముద్రణ 'మట్టి బండి' పుస్తకం ఆవిష్కరణ సభ ఘనంగా నిర్వహించారు. సభకు డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు. పుస్తకాన్ని గుళ్లపల్లి సుబ్బారావు ఆవిష్కరించారు. అరసం జాతీయ కార్యదర్శి వల్లూరి శివప్రసాద్, అమరావతి సాహిత్య మిత్రులు కన్వీనర్ పింగళి భాగ్యలక్ష్మి, డాక్టర్ జక్కంపూడి సీతారామారావు సమీక్షించారు. కార్యక్రమంలో చిట్టినేని కోటేశ్వరరావు, ఆలయ అధ్యక్షుడు సీహెచ్. మస్తానయ్య, ఏనుగు సుబ్రహ్మణ్యం నాయుడు, పలువురు సాహితీవేత్తలు, సాహిత్యాభిమానులు, రచయితలు, కవులు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సుబ్బారావు, నాలేశ్వర శంకరం తదితరులు

చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

డాక్టరు ప్రత్యూష సుబ్బారావు

బాపట్ల: పిల్లలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సోషల్ మీడియాకు సాధ్యమైనంత వరకు దూరంగా ఉంచాలని ప్రఖ్యాత మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు చెప్పారు. ఆదివారం ఎకో హౌస్‌లో 'మానవత' ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పిల్లలపై సమాజ ప్రభావం కూడా అధికంగా ఉంటుందని, అటువంటి పరిస్థితుల్లో వారికి మంచి చెడుల గురించి చెప్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమానికి మానవతా బాపట్ల శాఖ అధ్యక్షులు డాక్టర్ బి.శరత్. బోస్, వైద్యులు, డాక్టర్ ఇనజ కుమారి, గైనకాలజిస్ట్ డాక్టర్ మీనా, యోగ శిక్షకులు శైలజ, మానవత మహిళా విభాగ కన్వీనర్లు పద్మజ, అనంత కుమారి, ప్రసన్న, నాగలక్ష్మి పాల్గొన్నారు.

